క్లుప్తంగా

మారథాన్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులను సన్మానిస్తున్న అధ్యాపకులు

సిద్దిపేటఎడ్యుకేషన్: తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీఎస్ఏసీఎస్) ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మారథాన్ పరుగు పందెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) విద్యార్థులు సీహెచ్. ప్రవీణ్, జె. ప్రవీణ్, తుల్జారాం, రేణుక రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్, పీడీ విశ్వనాథం, ఎన్‌సీసీ కేర్ టేకర్ బాలకిషన్, అధ్యాపకులు విద్యార్థులను సన్మానించారు.

నూతన కార్యవర్గం

గజ్వేల్: గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లైసెన్స్‌డ్ సివిల్ ఇంజినీర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆర్. శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నరేష్, సత్యం, సుమ ంత్, సురేష్, శ్రీకాంత్, వినీత్, సాయిచరణ్, సంజయ్, విష్ణు, మురళి పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో చేరండి

తొగుట(దుబ్బాక): మధ్యలో బడి మానేసిన వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశమని ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ వెంకటస్వామి అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్‌ను ఆయన గురువారం సందర్శించి మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్‌లో ఈనెల 31వ తేదీలోగా చేరాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు 9441302994, 9949173317 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న పద్మశాలి సంఘం నాయకులు

గజ్వేల్‌రూరల్: చోరీ నెపంతో మైనర్‌ను ఇబ్బందులకు గురిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప ద్మశాలి సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనంలో ఆయన మాట్లాడారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరులో పద్మశాలి కుటుంబానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన ప్రభాకర్‌రావు, అతడి అనుచరులు చిత్రహింసలకు గురిచేయడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు గాడిపల్లి భాస్కర్, నాయకులు తుమ్మ శ్రీను, లింగం, రాజేశం, తదితరులు పాల్గొన్నారు. మైనర్ బాలికపై దాడి విచారకరమని బీఎస్పీ నాయకులు వినోద్, నరేష్, రమణాకర్ పేర్కొన్నారు.

'30 శాతం ఐఆర్ ప్రకటించాలి'

మిరుదొడ్డి(దుబ్బాక): ఉపాధ్యాయులకు మెరుగైన ఐఆర్‌తో పాటు పీఆర్సీ వచ్చే విధంగా పీఆర్‌టీయూ కృషి చేస్తుందని ఆసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీ సిబ్బందికి కనీస వేతనాలు అమలయ్యేలా కృషి చేస్తామన్నారు. మోడల్ స్కూల్ సిబ్బందికి బదిలీలు జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, కనకారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

గజ్వేల్‌రూరల్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పిస్తూ అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చాడ నవీన, ఎంపీటీసీ ఆనందం, నాయకులు రమేష్‌గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్, బుచ్చిరెడ్డి, అయ్యాలం, నరేష్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌కు భూమిపూజ

మిరుదొడ్డి(దుబ్బాక): మండలంలోని అల్వాలలో ఓపెన్ జిమ్‌కు దుబ్బాక ఆత్మకమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి గురువారం భూమిపూజ చేశారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు పోలీస్ రాజు, కో ఆప్షన్ సభ్యుడు హైమద్, సర్పంచ్ కిష్టయ్య, ఉప సర్పంచ్ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?



కుకునూరుపల్లి శివారు కలకలమ్మ చెరువు కట్టపై రోడ్డు దుస్థితి

కొండపాక(గజ్వేల్): అధికారుల అలసత్వం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ప్రయాణికులకు శాపంగా మారింది. మట్టి రోడ్డును బీటీగా మార్చేందుకు ప్రభుత్వం రెండు ధపాలుగా నిధులు మంజూరు చేసింది. మొదటి దఫా నిధులతో బొబ్బాయిపల్లి శివారులోని రైల్వేగేట్ నుంచి కొండపోచమ్మ దేవాలయం వరకు కాంట్రాక్టర్ పనులు పూర్తి చేశాడు. రెండో దశలో కుకునూరుపల్లి నుంచి కలకలమ్మ చెరువుకట్ట మీదుగా బొబ్బాయిపల్లి శివారులోని కొండపోచమ్మ వరకు (2.8 కిలోమీటర్లు) మట్టి రోడ్డును బీటీగా మార్చేందుకు ప్రభుత్వం రూ.5.80 కోట్ల నిధులు మంజూరు చేసింది. అయితే టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై గుంతలు పడి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇదే విషయమై ఆర్అండ్‌బీ మండల ఏఈ ధన్‌రాజ్‌ను వివరణ కోరగా టెండర్ ప్రక్రియ పూర్తయిందని.. కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకోకపోవడంతో పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు.

సమావేశాల సమాచారం ఎందుకివ్వరు?

ఎంపీపీ దానరి అమరావతి



మాట్లాడుతున్న ఎంపీపీ అమరావతి

గజ్వేల్‌రూరల్: గ్రామాల్లో మహిళా సంఘాల సమావేశాలు జరిగినప్పుడు ప్రజాప్రతినిధులకు సమాచారం ఎందుకివ్వరని ఎంపీపీ దానరి అమరావతి అధికారుల తీరుపై మండిపడ్డారు. పట్టణంలోని ఐఓసీలో గల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇటీవల మృతిచెందిన గద్దర్, గాయకుడు సాయిచంద్ మృతికి సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతికి ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారో చెప్పాలని ఐకేపీ ఏపీఎంను ప్రశ్నించారు. గ్రామాల్లో కొత్తగా పెళ్లి అయిన యువతులను మహిళా సంఘాల్లో చేర్చుకుంటున్నారా లేదా..? వారికి ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారో చెప్పాలన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. అనంతరం విద్యుత్, పీఆర్ శాఖల పనితీరుపై పలువురు ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బెల్దె కృష్ణగౌడ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ సురేందర్‌రెడ్డి

దుబ్బాక: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, డయల్ 100, ఇవ్‌టీజింగ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థినులు ఒంటరిగా వెళ్లినప్పుడు ఎవరైనా వేధించిన, వెంబడించిన, హేలన చేసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్సై గంగరాజు, ప్రిన్సిపాల్ సుప్రియ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పర్మినెంట్ చేసేవరకు అండగా ఉంటాం

ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ సూర్యవర్మ



దీక్షా శిబిరంలో కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేటజోన్: రెండో ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేసే వరకు కాంగ్రెస్ అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ సూర్యవర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 16 ఏళ్లుగా వైద్యసేవలు అందిస్తున్న వీరికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. దాదాపు 20 రకాల వైద్యసేవలు అందించే ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరణ చేయడానికి అన్ని పార్టీలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు కలీమ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

తొగుట(దుబ్బాక): మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ జనసమితి జిల్లా కో కన్వీనర్ ఐలపురం అనిల్ రెడ్డి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి మదిర ఇందిరానగర్‌కు చెందిన అనిల్‌రెడ్డితో పాటు లింగాపూర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారిని ఎంపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట– భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నుంచి పలువురు కార్యకర్తలుఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే మండల పరిధిలోని కొండాపూర్‌కు చెందిన ఆలయ అర్చకుడు శ్రీధర్ పంతులుకు ఎంపీ ధూప దీప నైవేద్య సర్టిఫికెట్‌ను అందించారు. అనంతరం అక్బర్‌పేట–భూంపల్లి మండల పరిధిలోని 9 మంది దివ్యాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ సన్మానం



సిద్దిపేటకమాన్: ఆయుర్వేదంలో వివిధ గ్రామాల్లో పేద ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు సిద్దిపేటకు చెందిన జర్నలిస్టు స్వామి సేవలను గుర్తించి కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈసందర్భంగా స్వామిని సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం పలువురు ప్రముఖులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రంగాచారి, అంజయ్య, మల్లారెడ్డి, రంగదాంపల్లి శీను, మైసారెడ్డి, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్): ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు రాగుల రాజు, యూత్ జిల్లా అధ్యక్షుడు సత్యం అన్నారు. జగదేవ్‌పూర్ ముదిరాజ్ సంఘం ఏర్పాటు అయి ఏడాది కావడంతో గురువారం జగదేవ్‌పూర్‌లో జెండాను ఆవిష్కరించి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సురేష్, మహిళ విభాగం అధ్యక్షురాలు జయమ్మ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

◆ పల్లె పల్లెకు బీసీ చైతన్య యాత్ర

హుస్నాబాద్‌రూరల్: నియోజకవర్గంలో బీసీలను చైతన్యం చేయడానికి పల్లె పల్లెకు బీసీ చైతన్య యాత్ర చేపట్టినట్లు బీసీ సంక్షేమ సంఘం నాయకుడు పచ్చిమట్ల రవీందర్ తెలిపారు. గురువారం జిల్లెలగడ్డలో గీత కార్మికులు, యాదవ సంఘాల నాయకులతో మాట్లాడారు. బీసీలు రాజకీయంగా ఎదగాలంటే వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలుపించుకోవాలని సూచించారు.

◆ రెండో విడత గొర్రెల పంపిణీ

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని నందారం గ్రామంలో లబ్ధిదారులకు పశువైద్యాధికారి విజయభార్గవ్, ఎంపీటీసీ సభ్యులు లింగాల శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

◆ న్యూట్రిషన్ కిట్‌తో ఆరోగ్యానికి మేలు

సిద్దిపేటజోన్: న్యూట్రిషన్ కిట్ ద్వారా గర్భిణులకు ఎన్నో పోషకాలు అందుతాయని సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని 32వ వార్డులో గురువారం నడుస్తూ చెత్త ఏరివేద్దాం కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ బందారం లతరాజుతో కలిసి చెత్తను ఏరివేశారు.

◆ పాఠ్య పుస్తకాల పంపిణీ

నంగునూరు(సిద్దిపేట): నర్మెట కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు గురువారం ఎంఈఓ దేశిరెడ్డి పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కేజీబీవీలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు.

5కే రన్‌ను విజయవంతం చేయండి

హుస్నాబాద్: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈ నెల 19న నిర్వహించే 5కే రన్‌ను విజయవంతం చేయాలని హుస్నాబాద్ ఆర్డీఓ బెన్ షాలెమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, వేలేరు మండలాల్లో 5కే రన్ పోటీలను విజయవంతం చేసేందుకు ఆయా మండలాల తహసీల్దార్లను మండల నోడల్ అధికారులుగా, హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్‌ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అలాగే హుస్నాబాద్ ఏసీపీ, ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బందితో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

అక్రమ అరెస్ట్‌లపై నిరసన

వర్గల్(గజ్వేల్): విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తూ గురువారం వర్గల్ మండల వనరుల కేంద్రం వద్ద సిబ్బంది నోటికి నల్లగుడ్డలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఆసంఘం మండల అధ్యక్షుడు సీహెచ్ భూపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి దుండిగల్ యాదగిరి, జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్ భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో జనార్దన్, కవిత, కృష్ణవేణి, పద్మ, విజయ పాల్గొన్నారు.

కొండపాకలో...

కొండపాక(గజ్వేల్): కొండపాక ఎంఈఓ కార్యాలయం ఎదుట కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా మండల అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ.. సమగ్ర శిక్షలో 15 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్నప్పటికీ క్రమబద్ధీకరణకు నోచుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

చేర్యాల(సిద్దిపేట): తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పట్టణానికి చెందిన అయిత బాలసంజయ్ ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్ వెళ్లి తిరిగి బుధవారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటి తలుపులు తీయడానికి ప్రయత్నించగా లోపలి వైపు గడయ తీసి ఉంది. అనుమానం వచ్చి ఇంటి వెనకాల నుంచి వచ్చి చూడగా వస్తువులు చిందర వందరగా కనిపించాయి. టేబుల్ డ్రాలో ఉన్న రూ. 10 వేలు కనిపించలేదు. దీంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా బాధితుడి తల్లిదండ్రులు కొన్ని రోజులుగా విదేశాల్లో ఉంటున్నారు.

బోరు మోటారు కేబుల్..

దుబ్బాకరూరల్: మండల పరిధిలోని ఆకారం గ్రామంలో బుధవారం రాత్రి వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ బోరు మోటార్ల కేబుల్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. సుమారు పది మంది రైతులకు చెందిన పొలాల్లో మోటారు కేబుల్ వైర్లు చోరీకి గురైనట్టు చెప్పారు. సుమారు రూ. 50 వేల వరకు నష్టం వాటిల్లినట్టు బాధిత రైతులు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

సిద్దిపేటజోన్: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ రామకృష్ణ హెచ్చరించారు. గురువారం ప్రతిభ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు నిబంధనలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌చారి, అధ్యాపకులు, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ టికెట్ 'ముత్తిరెడ్డి'కే ఇవ్వాలి



మాట్లాడుతున్న భిక్షపతి

కొమురవెల్లి(సిద్దిపేట): జనగామ బీఆర్ఎస్ టికెట్ ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికే ఇవ్వాలని కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గీస భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంతమంది స్వప్రయోజనాల కోసం ఇతరులకు టికెట్ కేటాయించాలని ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తిరెడ్డిని ఓడించలేమని కుట్రదారులు కొత్తగా కుటుంబ సభ్యులతో కలిసి కొత్త కుట్రకు దారితీశారని మండిపడ్డారు. ముత్తిరెడ్డికి మరోసారి టికెట్ ఇస్తే గతంలో కంటే రెట్టింపు మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ర్యాలీగా హైదరాబాద్‌కు సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్దప్ప, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు తలారి కిషన్, అక్కెనపల్లి నరేందర్‌రెడ్డి, కిష్టంపేట సర్పంచ్ కరుణాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింహులు, ఆలయ ధర్మకర్త రఘువీరారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇతరులకు కేటాయించొద్దు

చేర్యాల(సిద్దిపేట): జనగామ బీఆర్ఎస్ టికెట్ తిరిగి ఎమ్మెల్యే ముత్తిరెడ్డికే కేటాయించాలని, లేనిపక్షంలో సీఎం కేసీఆర్ పోటీ చేయాలని చేర్యాల పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, అనంతుల మల్లేశం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఉల్లెంగుల ఏకానందం, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్‌కు ర్యాలీగా తరలివెళ్లారు.

మద్దూరులో..

మద్దూరు(హుస్నాబాద్): మూడోసారి కూడా ముత్తిరెడ్డికే జనగామ బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ మద్దూరు, దూళ్మిట్ట మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి కోరారు. ఈసందర్భంగా గురువారం మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశంతో కలిసి మాట్లాడారు. కృష్ణారెడ్డి అభద్రత భావంలో ఉన్నారని.. దళిత బంధు పేరుతో అనేక మంది నుంచి డబ్బులు వసూలు చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అభివృద్ధిని మరిచిన ప్రభుత్వం



గిరిజనులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

అక్కన్నపేట(హుస్నాబాద్): బీఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, గిరిజన తండాలు అభివృద్ధికి నోచుకోకుండా పోయాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని మల్చేరుతండా, మసిరెడ్డి తండా గ్రామాల్లో గురువారం ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను గిరిజనులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఏ తండా అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. అదేవిధంగా పలు తండాల్లో కనీస నీటి వసతి, రోడ్లు, విద్యుత్ సౌకర్యం సరిగా లేవని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే గిరిజన తండాల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, యూత్ అధ్యక్షుడు దాము, నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆగని 'దళితబంధు' లొల్లి



ధర్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ వద్ద ఆందోళన చేస్తున్న దళితులు

గజ్వేల్‌రూరల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకం లొల్లి పుట్టించింది. వందకుపైగా కుటుంబాలున్న గ్రామంలో అధికార పార్టీకి చెందిన వారికే కేటాయిస్తే తమ పరిస్థితి ఏమిటని మిగితా వారు ఆందోళనకు దిగిన సంఘటన మండల పరిధిలోని ధర్మారెడ్డిపల్లిలో గురువారం చోటు చేసుకుంది. గ్రామంలో మాల, మాదిగ కలిపి సుమారు 140 వరకు కుటుంబాలుండగా కేవలం 11 యూనిట్లనే కేటాయించడం సరికాదన్నారు. అర్హులైన దళితులందరికీ పథకాన్ని వర్తింపజేసేలా చొరవ చూపాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): దళితబంధు అర్హులందరికీ ఇవ్వాలని కోరుతూ గురువారం మండలంలోని బస్వాపూర్ గ్రామ పంచాయతీ ఎదుట దళితులు ధర్నా చేశారు. గ్రామంలో 60 కుటుంబాలు ఉంటే ఐదు యూనిట్లు మాత్రమే మంజూరు చేశారని వాపోయారు. పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి ధర్నా చేస్తున్న దళితులతో మాట్లాడి సముదాయించారు. అలాగే నిర్మల్‌నగర్‌లో గ్రామసభలో అనర్హులకు దళితబంధు ఇచ్చారని సర్పంచ్‌ను నిలదీశారు.

మాటలే తప్ప ఆచరణలో శూన్యం

హామీల అమలుపై బీజేపీ నాయకుల ఆందోళన



దుబ్బాక: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



గజ్వేల్ ఐఓసీ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

హుస్నాబాద్: ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. నిరుపేదలకు డబుల్ బెడ్రూంలు ఇస్తామని, దళితులకు దళిత బంధు, గిరిజనులకు గిరిజన బంధు, బీసీలకు బీసీ బంధు హామీలను విస్మరించి ప్రభుత్వం మోసం చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపీ జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సతీష్, నాయకులు పాల్గొన్నారు.

దుబ్బాక: నియోజకవర్గవ్యాప్తంగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే అందించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్‌చారీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని ఐవోసీ (ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్) ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గురువారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పంజాల అశోక్, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్‌లో..

మద్దూరు(హుస్నాబాద్): డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన వారికే ఇవ్వాలని బీజేపీ దూళ్మిట్ట మండల అధ్యక్షుడు దారావత్ భిక్షపతి నాయక్ అన్నారు. గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి(దుబ్బాక): అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దేవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రోశయ్య డిమాండ్ చేశారు. తహసీల్దార్ నగేష్‌కు వినతిపత్రం అందజేశారు.

అర్హులందరికీ అందజేయాలి

వర్గల్(గజ్వేల్): దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలను అర్హులందరికీ అందజేయాలని వర్గల్ బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరాం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌కు మెమొరాండం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహిపాల్, రవీందర్‌గౌడ్, దిండి నాగరాజు, శ్రీనివాస్, ప్రవీణ్, ప్రశాంత్, యాదగిరి, మధు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్):ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు.

కోహెడ(హుస్నాబాద్): కోహెడలో బీజేపీ మండలాధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

చేర్యాల(సిద్దిపేట): అర్హులకే గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని కోరుతూ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాశెట్టి పాండు, జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్, రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్, పోతుగంటి రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

రాయపోలు(దుబ్బాక): దౌల్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు కిషన్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు.

కొండపాక(గజ్వేల్): బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కొండపాక, కుకునూరుపల్లి తహసీల్దార్లు శ్రీనివాస్, ఆశాజ్యోతిలకు వినతిపత్రం అందజేశారు.